ప్రశాంత వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు

- రౌడీ షీటర్లు, ఆకతాయిలకు సీఐ కౌన్సెలింగ్

మర్రిపాలెం: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకూడదనే ఉద్దేశంతో శనివారం కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లు, ఆకతాయిలకు సీఐ విజయ్‌కుమార్ కౌన్సెలింగ్ నిర్వహించారు. సీఐ వారితో మాట్లాడుతూ ఎటువంటి అసాఘింక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్ధరాత్రి రోడ్ల మీద న్యూసెన్స్ సృష్టిస్తే చర్యలు చేపడతామన్నారు. ప్రతి ఒక్కరిపై నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక నిఘా ఉంటుందని చెప్పారు. నగర ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



















జగనన్న పాలనలో ఇంటింటా సంతోషం

- వైఎస్సార్‌సీపీ 'ఉత్తర' సమన్వయకర్త కె.కె.రాజు
- 55వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

తాటిచెట్లపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరుస్తోందని నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం 55వ వార్డు 250 సచివాలయం పరిధి సాక్షి గణపతి ఆలయం వీధి, రెడ్డి తాటిచెట్లపాలెం ప్రాంతాల్లో కార్పొరేటర్ శశికళతో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధితోపాటు వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేలా అనేక సంక్షేమ పథకాలను జగనన్న అమలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. ఏవైనా సమస్యలుంటే సచివాలయం సిబ్బంది, కార్పొరేటర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని స్థానికులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, ఆళ్ల లీలావతి, కె.కామేశ్వరి, డైరెక్టర్లు రాయుడు శ్రీను, ఆళ్ల శివగణేష్, నూకరాజు, పార్టీ వార్డు అధ్యక్షులు పైడి రమణ, కె.పి.రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాస్, కేవీ బాబా, నార్త్ బీసీ సెల్ అధ్యక్షుడు బొడ్డేటి గంగామహేష్, నాయకులు సిద్ధార్థ, ఆళ్ల శ్రీనివాస్, వైవీఎస్ రాజు, ఆళ్ల గోపి, యర్రంశెట్టి శ్రీనివాస్, ఎల్ల శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, ఎండీ గౌస్, సంతోష్, పరదేశిరెడ్డి, దాసు, కరుణ, లక్ష్మి, చిన్నారావు, హరిపట్నాయక్, షేక్ బాజ్జీ, అప్పారావు, చిరంజీవి, కె.చిన్నా, రాఘవులు, వెంకటేష్, ప్రసాద్, జ్ఞానేష్, రాము, గురువోజి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.


మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న కె.కె.రాజు

వైకుంఠ ఏకాదశికి పక్కా ఏర్పాట్లు

మురళీనగర్: కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలో వెలసిన వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని ఈ నెల 2న నిర్వహించనున్న ఉత్తర ద్వార దర్శనాల్లో భక్తులకు పూర్తి సౌకర్యాలు కల్పించామని ఆలయ ఈవో బండారు ప్రసాద్ తెలిపారు. భక్తుల మన్ననలు పొందేలా వలంటీర్లు పని చేయాలని ఆయన కోరారు. వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు, ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా నిర్వహించాల్సిన విధులపై వలంటీర్లతో ఆలయ ప్రాంగణంలో శనివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ క్యూలైన్లలో తోపులాటలు లేకుండా చూడాల్సి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. సర్వదర్శనం, టికెట్ దర్శనం, వీఐపీ దర్శనాలకు సంబంధించిన వివరాలను వాలంటీర్లకు ఆయన చెప్పారు. ఆలయ అర్చకుడు శేషాచార్యులు మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన వైకుంఠ ఏకాదశి నాడు స్వామి దర్శనానికి అత్యధిక సంఖ్యలో వచ్చే భక్తుల కోసం వేదిక ఏర్పాటు చేశామన్నారు. వైకుంఠ ఏకాదశి విశిష్టతను ఆయన వివరించారు. కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు, వలంటీర్లు పాల్గొన్నారు.


వైభవుడి దర్శన వివరాలు వెల్లడిస్తున్న అర్చకుడు శేషాచార్యులు, ఈవో ప్రసాద్

వైభవ వేంకటేశ్వరుడికి సుప్రభాత సేవ

వైభవ వేంకటేశ్వర స్వామికి శనివారం సుప్రభాత సేవ ఘనంగా నిర్వహించారు. వేకువజామున సన్నిధి గొల్ల సేవ చేసి సుప్రభాతం చదివి వినిపించారు. ఉదయం 7.30 గంటలకు బాలభోగం, అనంతరం భక్తుల సమక్షంలో శ్రీవారికి అర్చన, మంగళాశాసనం, తీర్థప్రసాద గోష్టి, సామూహిక విష్ణు సహస్రనామార్చన, రాజభోగ నివేదన జరిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. వేంకట ఆదినారాయణ–అనురాధ, వెంకట్‌మణి–అపర్ణ దేవి దంపతులు నారాయణ సేవకు ఆర్థిక సాయం అందించారు. భక్తులు అత్యధిక సంఖ్యలో వైభవుడిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో బండారు ప్రసాద్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

మహిళల ఖోఖో టోర్నీ విజేత బుల్లయ్య కళాశాల


విజేతలతో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ మధుకుమార్

సీతంపేట: ఆంధ్రా యూనివర్సిటీలో ఈ నెల 30న జరిగిన అంతర కళాశాలల మహిళల ఖోఖో టోర్నమెంట్‌లో లంకపల్లి బుల్లయ్య మహిళా కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా శనివారం వారిని కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ జి.మధుకుమార్ అభినందించారు. క్రీడల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.ఎస్.కె.చక్రవర్తి, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.శ్రీకాంత్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సోమేశ్వరరెడ్డి, అసిస్టెంట్ డీన్ గంగరాజు, మేజర్ బ్రహ్మానందరెడ్డి, వ్యాయామ విభాగాధిపతి వై.శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ యు.గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

సీతంపేట: ధనుర్మాసం రెండో శనివారం సందర్భంగా అక్కయ్యపాలెం శ్రీనివాసనగర్‌లోని శ్రీలక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఇస్కాన్ హరేరామ, హరే కృష్ణ సభ్యులు రాధాకృష్ణుల విగ్రహాలను ప్రతిష్టించి పూజించారు. ఆలయ అర్చకుడు కూర్మనాథాచార్యులు పూజలు చేశా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.


ప్రసన్న వేంకటేశ్వరాలయ పూజల్లో పాల్గొన్న భక్తులు

లలితా పీఠంలో..: లలితానగర్ లలితా పీఠంలో కొలువైన కల్యాణ వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో 'గ్రీవెన్స్'

సీతమ్మధార: నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు ఆధ్వర్యంలో శనివారం బాలయ్యశాస్త్రి లేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. వాటిని కె.కె.రాజు పరిశీలించి కొన్నింటిని తక్షణం పరిష్కరించారు. మరికొన్ని వినతులను అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు పాల్గొన్నారు.

నాణ్యమైన కూరగాయలే విక్రయించాలి

సీతమ్మధార: రైతుబజార్లలో సూచించిన ధరల మేరకు నాణ్యమైన కూరగాయలే విక్రయించాలని జిల్లా వ్యవసాయ, వాణిజ్య, మార్కెటింగ్ శాఖ అధికారి షేక్ యాసిన్ ఆదేశించారు. స్టాళ్ల డ్రా, ఇతర ఫిర్యాదులు రావడంతో విచారణ నేపథ్యంలో శనివారం సీతమ్మధార రైతుబజార్‌ను ఆయన సందర్శించారు. రైతుల స్టాళ్ల వద్దకు వెళ్లి ఐడీ కార్డులు, ఉల్లిపాయలు, టామాటాలు, పండ్ల నాణ్యతతోపాటు ధరల పట్టికలను పరిశీలించారు. సమస్యలు ఉంటే నేరుగా తన నంబర్ 7331154978కు ఫోన్ చేయాలని రైతులకు యాసిన్ సూచించారు.


రైతుబజార్‌లో పండ్ల నాణ్యతను పరిశీలిస్తున్న షేక్ యాసిన్

రైతుబజార్ స్టాళ్లకు డ్రా..

సీతమ్మధార రైతుబజార్‌లోని స్టాళ్లకు మార్కెటింగ్ శాఖ అధికారి షేక్ యాసిన్ ఆధ్వర్యంలో డ్రా తీసి రైతులకు కేటాయించారు. ఈవో కొండబాబు, సహాయకుడు సతీష్, రైతులు పాల్గొన్నారు.

45వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డు సింగాలమ్మపురంలో ఇటీవల మంజూరైన తాగునీటి పైప్‌ల ఏర్పాటుకు శనివారం డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కంపా హనోకు శంకుస్థాపన చేశారు. కొత్త పైప్‌లైన్ల ఏర్పాటుకు రూ.18 లక్షల నిధులు మంజూరైనట్లు జీవీఎంసీ సిబ్బంది తెలిపారు. అనంతరం వరాహగిరికాలనీ–2లో వీధిలైట్ల పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంతంతోపాటు సింహగిరి కాలనీలో 13 పోల్స్ వేసేందుకు రూ.3 లక్షల నిధులు ఆయన మంజూరు చేయించారు. ఆయా కాలనీల అధ్యక్షులు చింతల బాబూరావు, కారుకొండ రాజు, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, ఎలక్ట్రికల్ ఏఈఈ గోపినాథ్, వాటర్ వర్క్స్ ఏఈ మోహన్, పార్టీ నాయకులు హరిపట్నాయక్, నానిబాబు, దుర్గేష్, సన్యాసప్పలనాయుడు, పలిశెట్టి గణపతి, మహేష్, మాతా ఈశ్వర్, కాయల నర్సింగ్, ఆదిలక్ష్మి, సువర్ణ, తవిటమ్మ, నూకరత్నం, అమ్మాజీ పాల్గొన్నారు.


సింగాలమ్మపురంలో శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ కంపా హనోకు

వలంటీర్లతో కార్పొరేటర్ సమీక్ష

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డులోని 252, 253, 254, 255, 256 సచివాలయాల్లో వలంటీర్లతో శనివారం డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కంపా హనోకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల ఏర్పాటైన సచివాలయ పరిశీలకులను వలంటీర్లకు పరిచయం చేశారు. ఈ నెల 1 నుంచి ప్రతి వలంటీర్‌తో పరిశీలకులు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు వారికి అందుతున్నాయో లేదో, వీటిలో ఏమైనా ఇబ్బందులున్నాయేమో తెలుసుకోవాలని, వాటిని పరిష్కరించే దిశగా సచివాలయ సిబ్బంది పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, నాయకులు హరిపట్నాయక్, నాయుడు, నేపాల్ శ్రీను, సచివాలయ అడ్మిన్‌లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

రేపటి నుంచి బీసీ కన్వీనర్ పాదయాత్ర

సీతంపేట: ఉత్తర నియోజకవర్గంలో ఈ నెల 2 నుంచి పాదయాత్ర చేస్తానని ఉత్తరాంధ్ర బీసీ కన్వీనర్ సనపల లక్ష్మీనరసింహ తెలిపారు. ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో శనివారం కార్యక్రమ పోస్టర్లు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఇంటింటా నేనుంటా అనే కార్యక్రమం పేరిట నియోజకవర్గంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటానన్నారు. 51వ వార్డులో యాత్ర ప్రారంభించి 240 రోజులు పర్యటిస్తానని చెప్పారు.



















